10 పేజీలు అణా: ప్రారంభం 1930 R. No. M. 3152.

# జమీన్ రైతు

"Zamin Ryot" Nellore.
(A National Kisan Weekly)

సంపాదకుడు:
నెల్లూరు వెంకట్రామానాయుడు.

సంపుటం 12 | శుక్రవారము : నెల్లూరు : 15—8—41 | సంచిక 38

## యుద్ధపురాణం

రష్యాలో సంకులసమరం — పసిఫిక్కులో జపాను వ్యూహాలు అట్లాంటిక్‌లో చర్చిల్ రూజువెల్టుల సమావేశములు — ఐరోపాలో ఫ్రాన్సు నూతనపరిణామము — ఆఫ్రికాతీరాలకు క్రొత్త విపత్తు — మధ్యప్రాచ్యములలో తుర్కీ - ఈరాక్ - ఈరాను లందు కలవరము — ప్రపంచ నూతన దృక్పథ సూచనలు.

### పసిఫిక్ రంగము

అమెరికా అధ్యక్షుని అంతరంగుడు హాప్కిన్సు ఇంగ్లాండు, రష్యాలు దర్శించుట, ఫ్రెంచి ప్రభుత్వము వారు అమెరికావారి తర్జనభర్జనలను నిర్లక్ష్యము చేసి, డార్లన్ నౌకాధిపతిని సకలసామ్రాజ్య సంరక్షక మంత్రినిగా నియమించి, సైనిక, నౌకా, వైమానిక దళాధికారమును అతనికి అప్పగించుట, రష్యామీద తనకు అట్టి క్రౌర్యములేదనియును, అమెరికానుండి లాడివాస్టాక్ ద్వారా, రష్యాకుగానీ చీనాకుగానీ యుద్ధసరఫరాలు రాకూడదనియును జపాను అమెరికాను హెచ్చరించుట, జపాన్ ఇండోచీనాను పరిపూర్ణముగా ఆక్రమించుకొన్నమా, థాయిలాండుగుండా నిబ్బరముగ నుండుట, ఆస్ట్రేలియాప్రధాని తనదేశమునకు అపాయము చేరువనున్నదని మంత్రాంగ సమాలోచనలు జరుపుట, ఫిలిప్పైన్ దీవులయందు సైనికసన్నాహములు జరుపబడుచుండుట, పసిఫిక్కులో అమెరికా నౌకాసంచారములు, మలయా సింగపూరు, బర్మా సరిహద్దులలో బ్రిటీషు వారి సమరవ్యూహములు, దక్షిణపసిఫిక్ రంగము ప్రాధాన్యత వహింపవచ్చునని ధ్వనించుచున్నది.

### మధ్యప్రాచ్యరంగము

తుర్కీనుండి జర్మన్ సేనలును, యంత్రనిపుణులును, ఇంజనీర్లును పరిషియాలోకి గుంపులుగుంపులుగ ప్రవేశించుటయును, రష్యా తనకును అట్టి అవకాశము నొసగవలయునని పరిషియాను అడిగించుటయును, సిరియా యుద్ధవిరామనియమములను ఫ్రెంచి ప్రభుత్వమువారు మక్కికి మక్కిగా పూర్తి చేయలేదని డెంట్జ్ ప్రభువు వగైరా సైనికాధిపతులను ఆంగ్లేయులు నిర్బంధములో నుంచుటయును, సూయజ్ కాలువమీద జర్మనుల బాంబులు వర్షించుటయును, మధ్య ప్రాచ్యము లందు యుద్ధమేఘములు తీవ్రరూపమును దాల్చుచున్నట్లే స్ఫురించుచున్నది.

జర్మనుల రష్యనురంగము ఒడెస్సా, క్రిమియా పరిసరములకు వ్యాపించుటయును, రష్యన్ సేనలు ఉక్రేన్ రంగమునుండి వెనుకకు మరలుటయును, నల్లసముద్రములో జర్మన్ నౌకలు, క్రూయిజర్లు బహుళముగ సమీకరింపబడుటయును, దక్షిణ రష్యాలో నొకగొప్ప వ్యూహము గన్పడుచున్నది.

### ఆఫ్రికారంగము

సిరియా రంగమునందు ఫ్రెంచివారికి సకల స్వాతంత్ర్యమును ఒసగినందున గల్గిన విపరీత పరిస్థితులవల్ల జర్మనులు ఫ్రెంచివారిని చేయివదల కూడగని మరింత నొక్కుట యేర్పడింది. జర్మనీ ఒత్తిడివల్లనే ఇండోచీనాను, జపాను సంరక్షణ క్రిందకి తేగలిగిరి. నేడు ఆఫ్రికాయందలి ఫ్రెంచి సామ్రాజ్యమునకును అదేగతి పట్టనున్నది. ఫ్రెంచి గవర్నమెంటు అటు మిత్రమండలి పక్షమో, ఇటు జర్మను పక్షమో చేరక తప్పినదిగాదు. జర్మను పక్షమున చేరిన తాము తగుచర్య తీసుకొందుమని అమెరికా ఫ్రెంచివారిని బెదిరించినది. ఇండో - చీనా, థాయిలాండులను కబళించిన మూడవన్ను తెరతునని జపాను దబాయించినది. జపాను అమెరికా దబాయింపులకు ఝడియలేదు. ఫ్రెంచి గవర్నమెంటు జర్మనుల బారినుండి విడిపడజాలక తన సకలసామ్రాజ్య సంరక్షణ భారమును జర్మనుల పెంపుడుబిడ్డయగు డార్లాన్ మంత్రిగారికి అప్పజెప్పినది. అనగా ఫ్రెంచిప్రభుత్వపు సకలసైనిక, నౌకా, వైమానిక దళములన్నియును జర్మనుల కనుసన్నలలో మెలగ వలసిందే.

### హాప్కిన్సు

ఐరోపా రంగమునుండి నిర్గమించుటయును, అమెరికన్ రూజ్‌వెల్టు, చర్చిల్ ప్రధానితో సముద్రగర్భంలో నెచటనో సంప్రదించిరని వచ్చిన వార్తలును, కొంతకాలముగా అమెరికాధోరణిలో చల్లదనము కనుపించుటయును, చర్చిల్ కుడిచేయియగు బీవర్‌బ్రూక్ ప్రభువు అమెరికా 30 దినములలో యుద్ధరంగములో ప్రవేశింప జాలనిచో, తాము జర్మనీతో సంధికి ప్రస్తావనలు జరుపవలసి యుండునని అంత్యసందేశ మంపెనని వచ్చిన రూఢిగాని వార్తలును అంత సంతోషకరములుగ గన్పించుటలేదు.

అదినుండియును అమెరికా ధోరణి మనకెరిగినదే. రష్యాయుద్ధం క్లిష్టమార్గంలో నున్నప్పటికీ ఇంకా రంగానికి రాకపోవడము పొరపాటే గాక ప్రమాదహేతువుకూడ. కర్తృత్వ చింతలలో చిక్కుకొన్నప్పుడు నొక్కి నిష్పక్షనివాడు, కర్తృత్వ విజయబలమును గైకొని వచ్చినపుడు ఢీకొనజాలుదురా? జపాన్ దక్షిణ పసిఫిక్కునందు అపాయవాతావరణమును కల్పించుచున్న దను వార్తలును, ఆస్ట్రేలియాప్రధాని ఆర్తావాదములును యదార్థములు కావలయును. ఉత్తరపసిఫిక్కునందు అమెరికానుండి తనకు భయములేదని జపాను గ్రహించియే, రష్యామీదికి కాలు దువ్వుట మొదలించినది. అమెరికా - రష్యాకే సహాయమును పంపజాలకపోయినచో, ఫలితము చేతోక్క ధోరణికి వచ్చునేమో?

### రష్యారంగము

జర్మనులు ఇటీవల గావించుచున్న ప్రకటనలనుబట్టి ఉక్రేను రంగములో రష్యనుల సేనలను రెండుభాగముగ కత్తిరించి ఒడెస్సా (దక్షిణ రేవు పట్టణము) ఖండముగను, కీవ్ ఖండముగను చీల్చినట్లు తెలుపబడినది. ఒడెస్సారంగము విషయమై పైన తెలుపబడినది.

**WANTED**

నెల్లూరు మునిసిపలు మహమ్మదీయ ప్రాథమిక బాలుర పాఠశాలలకు హయ్యరుగ్రేడు ట్రయినింగు అయిన మహమ్మదీయ ఉపాధ్యాయులు కావలసి యున్నారు. తగిన క్వాలిఫికేషనులు యున్నవారు నెల్లూరు మునిసిపలు కమీషనరుగారికి తే 28—8—41 ది లోగా అర్జీలు దాఖలు చేసికొనవచ్చును.

నెల్లూరు మునిసిపల్ ఆఫీసు 11—8—41 } సంజీవ తలవార్, కమీషనర్.

## మఘకార్తె

మఘకార్తె తే 16 ది శనివారం రాత్రి 10 గంటలకు ప్రవేశము. ఈకార్తెలో కొన్ని మంచి రోగములు హెచ్చుగానున్నవి. 20 తేదీలోపున కంటె 20 మొదలు 28 తేదీలోపల వర్షపాతమగుపడుచున్నది. ఈ పై చెప్పిన వారములలో వర్షము కాని, పిడుగాని రావచ్చునని నాయభిప్రాయము.

హోరా విలాస నెల్లూరు. — మొదలి రామకృష్ణ సిద్ధాన్తి.

"మఖలో తిమిరిలే (తిమరడం అంటే ఉరమడం అన్నమాట) మడిబెమీద కట్టకూడ పండుతుంది"

"పుబ్బలో పుట్టెడు చల్లేదానికంటె మఖలో మానెడు చల్లడం మేలు" అంటే పైగాకు మంచి అదునన్నమాట.

కీవ్‌రంగములోని రష్యాసైన్యాధిపతి తనసైన్యములను నవనవరముగ నష్టపడకుండునట్లు వెనుకకు మరలించుకొను చున్నాడని రూఢివార్త. ఇది నిజమైనచో, దీనిఫలితము లతిదారుణములు. ఉక్రేన్ ప్రాంత్యము జర్మనులకు వశపడినచో, జర్మనులకు సైనికముగనూడా గొప్ప లాభము చేకూరగలదు. తూర్పుప్రక్క మా సేనలకు వశపడుటయును, పరిషియాలోనికి మార్గము కుటయును కలుగును.

### స్మోలెన్స్కు రంగము

3 వారాల యుద్ధఫలితముగ అగ్నికాహుతి కాబడిన స్మోలెన్స్కు పట్నము జర్మనులకు చిక్కినను జర్మనులు అదిదాటి ముందుకు పోలేకున్నారు. మాస్కోమీద బాంబులవర్షం కురుస్తున్నది. భయపడికాదుగాని ముందుజాగ్రత్తకు మాస్కో నగరము ఖాళీచేయబడు చున్నదనియును, జర్మనులొక లేక గెలుపొందినను, అగ్నిజ్వాలలు గాక మరొండు వారికి దొరకనీయమనియును రష్యనులు దృఢప్రతిజ్ఞతో నున్నారు.

### లెనిన్‌గ్రాడ్ రంగము

స్మోలెన్స్కు రంగంవలెనే లెనిన్‌గ్రాడు రంగంకూడా చాలాకాలంగా నిలబడి యుద్ధం సాగిస్తున్నది. మర్మన్స్కుమీద అగ్నిగోళముల వర్షము కురియుచున్నది. ఫిన్నులను జర్మనులను ఈరంగమున ఎక్కువగా రష్యనులు ధైర్యంతో ఎదుర్కొంటున్నారు. సైనికయోధుల అసమాన ధైర్య సాహసాలను జర్మనులు ఆశ్చర్యపడుచు

(మిగతా 7-వ పేజీలో)

## ప్లీడరు ప్రాక్టీసు
(బాలకాండము)

# బాతాఖానీ

—విశ్వామిత్రుడు—

విశ్వామిత్ర ప్రణీతమైన "ప్లీడరు ప్రాక్టీసు" అనేరామాయణంలో యిది బాలకాండ మాత్రమే. ఇక ముందు వరుసగా అన్నికాండలు ప్రకటింపబడును. ఆధునిక నాగరికతా ప్రపంచములో ప్లీడరు స్థానాన్ని యధానురూపంగా చిత్రించిన వ్యాసకర్త ప్రశంసార్హుడు. ఇందలి రుచి, పాకాలకు పాఠకుల నాలుకలే ప్రామాణ్యం.

—సంపాదకుడు.

"ప్రశ్నే వారిచ్చిన అంటుమామిడితోట"లో పని తెగనమ్ముకొని ఎట్లాగో వచ్చిన డెబ్బై కాయలంగల చిన్న పనులన్నట్లు "బి. యల్. పాసుచేసి కార్యసామ్ములతో ఏకాకోక మెంటుకీజు చెల్లించి, సాక్షాత్తు శ్రీ శీఘ్రజస్టిసువారినల్ల అడ్వకేట్ పట్టాన్ని పొంది బోర్డును వాకిట్లో వ్రేలగట్టాను. ఏ పూళ్లో ప్రాక్టీసు పెట్టుదామా అని ఆలోచించుటకు ఒక నెలపట్టింది. చివరకు మాకు స్థిరపడియున్న తర్వాత ఏ సీనియరువద్ద పని చేస్తే బాగుండునా అని విచారించి తేల్చుటకు దాదాపు ఇరవై రోజులుపట్టింది. శాస్త్రోక్తముగా ప్రాక్టీసుగల ప్రతి సీనియరుకున్నూ ఆఫీసు జూనియరనే ఒక అల్లుడు ఉండనే ఉన్నాడు. మామగారి సుగుణాలను అల్లుడూ, అల్లుడి ప్రతిభా విశేషాలను మామ ఇంట్లో ఆడవారిఎదుట తప్ప తక్కిన అందరిఎదుట ప్రశంసించడమే వారి ముఖ్యప్రాక్టీసు. అట్లుండి కూడా ఒకమామా అల్లుడిఆఫీసే నాకు శరణ్యమైంది. వారికోతలు చూస్తే నాలోనాకే నవ్వొస్తుండేది. ఎవడైనా ఒకకక్షీదారుడు ఖర్మంచాలక వాళ్లతో మాట్లాడినా ఆ కక్షీదారుపై చిటచిట చూచేవాళ్లు ఆ మామాఅల్లుళ్లు. ఆఫీసులో ముగ్గురు గుమాస్తాలు. గ్రంథమంతా మొదటి గుమాస్తాయే నడిపేవాడు. మూడవగుమాస్తా ఆఫీసు షెల్ఫ్ భారమంతా మోపునకిడుకొని మోసేవాడు—అంటే కేసుకట్టలు స్వంతంగా మోసేవాడన్నమాట. ఎవ్వరూలేనప్పుడు ఆ మూడోగుమాస్తా మాత్రం నాతో తనకష్టసుఖాల్ను గురించి చెప్పేవాడు. రోలువచ్చి మద్దెలతో మొరపెట్టుకున్నట్లు. ఆరునెల్లు వారి ఆఫీసు సేవించాను త్రికరణశుద్ధిగా. ఏ కక్షిదారుడైనా నాకుకాగితాలు చూపించి ఆ విషయం వకీలుగారితో చెప్తే "వాడికేం తెలుసులేండి" అని ఆకాగితము అల్లుడి చేతికిచ్చి చూడమనేవాడు. కక్షీదార్లు గుమాస్తాలు ముసిముసినవ్వులు నవ్వుకునేవాళ్లు. యిక కోర్టులో ఆవలించే సందర్భంలో తప్ప నోరు తెరవడానికి అవకాశముండేదికాదు. ఆదాయం లేకున్నా అవమానమైనా తప్పుతుందనుకొని విజయదశమినాటి జన ఇక్కడి పెంటుగా ప్రాక్టీసు పెట్టాను. అంటే మరేంలేదు లెండి. సీనియర్ ఆఫీసుకు పోకుండా ఇంట్లోనే కూర్చున్నానన్న మాట.

కొత్తాఫీసేం, ఆరోజే ఒక కేసుకేసి కక్షిదారుడు వచ్చాడు. ఆతను నిజమైన కక్షిదారుడే అనుకొని ఆహ్వానించి కూర్చోబెట్టాను. చివరకు ఆతను "నా కన్యాకంకోసం వచ్చిన వకీలుగుమాస్తా అనిలేకంగ శల్య కట్టడానికి ప్రేరేపించే మేస్త్రీ వలె ఏమేమో దాచుకొంట్టాడు. మనోదాలు వ్రాయడంలో అనుభవించిన వెయ్యి యాభైలో రెండో, రేడి, ఈపూళ్లో వుంటే సీనియర్లంతా గడపక్క తక్కి దైనా కేసునన్నీ తాను దాచా అర్జీ వ్రాస్తె, ఇక అంతపైన వ్రాయవలసినదని, జిల్లాలో వుండే ప్రముఖులైన వ్యవహారులంతా తనవోటకని పెట్టుకొని యుండువారి కేసనిన్నీ ఏమేమో కోతలు కోసి సమ్మన్నాను.

మరునాడు వాకిట్లో వరండాలో కూర్చున్నాను. దాన్నే మాయింట్లో ఆఫీసంటాను. ఎందుకో ఆరోజు ప్రొద్దున్నే ఆనందింపవచ్చింది. వింతలేని అవ్వులింత ఉండనిడుకొని, నిదానించి నా

కలిరట్టు చూడగా శంఖుచక్రాలులేని విష్ణుమూర్తివలె ఒకనల్లని వృద్ధబ్రాహ్మణుడు లోనికివచ్చి నన్నుచూచి "అయ్యా, వకీలుగారున్నారా" అని అడిగాడు. ఏం చెప్పడానికి తోచలేదు ఏం చేస్తాం. నాఖర్మమిలా కాలిందనుకొని కంఠాన్ని సవరించుకొని ధీమాగా "నేనే వకీల్ను" అని అన్నాను. "చిత్తం" అని వారు కూర్చున్నారు.

"నాయనా, రామావధానులు నా పేరు. పెద్దిభొట్లపల్లె మాస్వగ్రామం. ఆ గ్రామం మా శ్రోత్రియమే లెండి. నా పేరు తమరింకా వినియుండరు. మా తాలూకాలో ఏవ్యవహారం వచ్చినా మనదగ్గర రావలసిందే. ఈగ్రామంలో వుండే లీడింగు లాయర్లంతా ఒకప్పుడు నన్నాశ్రయించుకొని తిరిగినవారే. ఇప్పటికి ఏడేండ్ల క్రిందట నాకుమారుడు వివాహంచేస్తె కేసులెక్కాట్ట ఈపూళ్లోవుండే లాయర్లంతా మాయింటికి వచ్చారు; కోర్టుగుమాస్తాలు, బావాజీలు యానిస్మంది కలవు పెట్టి మాయింటికి వచ్చారు. ఇక ప్రసంగవశాత్తు దానిని కోర్టు మునసబుకూడా నాయింటికేవచ్చి ముహూర్తం అవుతుండగానే మా పెండ్లి పందిట్లోనే కోర్టుపెట్టి రెండుకేసులు విచారించారు. సివిల్, క్రిమినల్, దివాన్యా, యావత్తు వ్యవహారాలు మనచేతిమీదుగా నడవవలె. (ఒక పెద్దవకీలు పేరుచెప్పి) ఈన ప్రథమంలో కోర్టుకు నడిచి పొయ్యేవాడు. వారు లీడరుకూ నాకూ ఒకవిషయంలో కొంచెం మనస్పర్ధ వచ్చి ఎట్లాగైనా వీణ్ణి మరేంద్ర నాస్తి చెయ్యాల్సింది అంతటివాణ్ణి చెయ్యావలె ననుకొని నాలుగు సంవత్సరాలు వాడింటినిండా వకాల్తుల వర్షం కురిపించాను. కేసులు యావత్తూ స్వయంగా దగ్గరవుండి వాడిచేత జరిపించాను. మంచి పేరు సంపాదించాడు. ఎక్కడపట్టినా అతని పేరే. అన్ని కేసులు అతనివే. నావిషయం నేను చెప్పుకోడం మంచిదిగాదు. తమరు విచారించవచ్చును. ముందు తమకే విశదమవుతుంది. నేను "చిత్తం, అట్టివారే. చూస్తే తమముఖమే చెప్తూంది."

"నాయనా కుశాగ్రబుద్ధివి. నిముషంలో గ్రహించావు. యుగంధరుడు ప్రతిజ్ఞ పట్టినట్లు పట్టుతున్నాను. ఆరునెల్లలో నిన్ను సీనియర్ లాయర్ను చేస్తాను. అయితే తమరు కొన్ని పద్ధతులు అవలంబించాలి. కరెక్టుగా శిఖ పెట్టాలి. కక్షీదారులను ఎప్పటి వాయిదా అప్పుడు తెలుపుతూ జాబులు వ్రాయాలి. దబ్బువిషయం మొఖమాటం ఏమాత్రం కూడదు. ఫీజు నిర్ణయించడంలో నాలుగు రూపాయలు తక్కువైతే ఫరవాలేదు. ఒప్పుకున్న మొత్తం మాత్రం వెంటనే వసూలుచేసుకోవాలి. మాతోటివారి విషయంలో పద్ధతిగా ఉంచాలి. వకీళ్ళకు నా పద్ధతి ఇందుకు ఒక దమ్మిడీ హెచ్చు తక్కువలు కూడదు. అయితే తమకు తల్లిదండ్రులున్నారా?"

(కొరవ 9-వ పేజీలో)



రెక్కలు ఆసిస్ట్ వెంకయ్యగారికి ద్వితీయ - అందాల బరిణె అనసూయ.
మునిశ్వాలల్లు మచ్చిక శింగారి, ఈవివాహం ఎన్ని కొంపలు తీసిందో...!
—కస్తూరి "అపవాదు" లో పూర్ణిమ.





రెండు
ఉత్తమ
పానీయములు




నరసూస్ మాన్యు ఫాక్చరింగ్ కంపెనీ.,
సేలం.
దక్షిణ ఇండియా అంతటను బ్రాంచీలు కలవు.
TC-N 1

# అమృత

రక్తశుద్ధి ద్రావకము

ఇది రక్తహీనత, మలబద్ధకము, ఆజీర్ణము, కీళ్ల నొప్పులు, సోమరితనము, మేహ రోగములు, మొదలగు వానిని నివారించి ... ముఖవర్చస్సును ఇచ్చును.

ఔ. 12 సీ. రు. 3; 6 ఔ. రు. 1-10-0.

కేసరికుటీరం లిమిటెడ్
రాయపేట :: మద్రాసు

తెలుగుజిల్లాలకు ఏజంట్లు
సీతారాం ... - బెజవాడ.




తారాగణం:

రాజ్యం ★ బాలసరస్వతి
ప్రకాశరావు ★ రఘురామయ్య
పూర్ణిమ ★ బాలామణి
రాఘవన్ ★ శేషగిరి
వరలక్ష్మి

మ్యూజిక్ :
బి. యస్. ఆర్.

*For Bookings apply to:*

**SARASWATHI TALKIES Ltd.,**

*Head Office :*
**BEZWADA.**

*Branch :*
**Gandhinagar, BANGALORE CITY.**


# సినిమా రంగం

## ముసలికాలపు ముచ్చటలు!

కాటా పోతే మరేమిటి?—ముసిముసినవ్వులాడే యౌవనంలో పొంగిపోతూ వున్న త్రిలోకసుందరి అనసూయను కాటికి కాళ్ళుచాచుకున్న ... ఆఫీసరు వెంకయ్య కట్టుకోవడం చేయుంది శా సుందీ; "కాకిముక్కుకి దొండపండు" అని చెప్పి లోకులంటే ఆశ్చర్యమా?

చిత్రశాలబంటూ ఆ పెద్దమనిషి, పాటే ఏమి పాట చెవిలేసేంతెండి...తాపతాపు అనుభవించారు- బళే— పట్టా వెంకయ్యగారిది; అనుభవం మంగపతిదన్న:

ఇల్లాంటి అగచాట్లు ప్రతినిత్యమూ లక్షలూ కోట్లూ చూస్తున్నాము మనిలాక్షరు, సైలది తెర్లోస్తున్నవే కాని బుర్రకి రావటం కష్టమౌను.

కాని, మన వెంకయ్యకు బుద్ధొచ్చింది; బాగా వచ్చింది. బుద్ధొచ్చి చక్కటి పనిచేశాడు. ఏమిటది?—చూడండి, సారథి రామబ్రహ్మంగారు డైరక్టుచేసిన కస్తూరిఫిల్ము "అపవాదు"

*

### దేవత

వాహినివారి కళాఖండం 'దేవత' మద్రాసులో దిగ్విజయంగా ఆరు వారాలనుంచి నడుస్తోంది. ఈ సెప్టెంబరు 11 వ తారీకుల ఆంధ్రదేశంలో అన్ని కేంద్రాల్లో దర్శనమీయనుంది. అబ్బ! ఏమిపాటలు - ఏమి అమృతమయ గానం!! అమాధుర్యం విన్నా - విన్నా తనివి తీరదు. చక్కని చిత్రం - ఉత్తమ చిత్రం 'దేవత' చూడండి.

★

### భక్తిమాల

పురుషుని కామతృష్ణతీర్చేందుకు, తనదేహాన్ని అమ్ముకొని నిరాకరించిన ఒక దేవదాసీకన్య జీవితమే "భక్తిమాల" ఉత్తమ సమాజికచిత్రం. సెప్టెంబరు 3 వ రిలీజు.

*

### అపవాదు

అక్టోబరు 2 వ తేది గాంధిమహాత్ముని జన్మదినాన విడుదల చేస్తారట.

*

### పార్వతి

ప్రతిభావారి "పార్వతి" పౌరాణికచిత్రం. ఇది వెనక వచ్చిన పౌరాణికచిత్రాల మాదిరి కాదు. ఇందులో సాంఘికచిత్రాలమాదిరి విస్మయాన్ని కలిగించే ఘట్టాలుండడం దీని ప్రత్యేకతను రుజువుచేస్తుంది. ఆర్టుడైరక్టరు శర్మగారు, ఘంటసాల బలరామయ్యగారు ప్రత్యేకశ్రద్ధతో తయారుచేసిన చిత్రరాజము. చిత్రంఅంతా పూర్తి అయినా రిలీజు నవంబరులోనే అంటున్నారు.

---


స్కూలు
# పుస్తకాలు

హైస్కూళ్లకు - ఎలిమెంటరి స్కూళ్లకు - అన్ని స్కూళ్లకు ప్రతిపుస్తకం ఇక్కడ దొరకుతుంది. ధరలు తక్కువ. అయ్యవార్లకు కమీషన్ లిబరల్ గా యివ్వబడును—

జయప్రభాత్ కంపెనీ,
బుక్ సెల్లర్సు,
(పొత్తూరు లక్ష్మయ్య అంగడిప్రక్క)
బజారు — నెల్లూరు.


Printer Publisher and Editor: N. V. RAMANAIDU, Zamin Ryot Power Press, 168 Danduvari St, Nellore.